





ట్యాంకర్లలో తెచ్చిన నీరు తెల్లారే ఇంకిపోయాయ్..!



జగన్ ఇచ్చిన జీవోలు, నొక్కిన బటన్లన్నీ డమ్మీలే

అధికారంలోకి వచ్చిన ఏడాదిలో కుప్పంకు హంద్రీనీవా

రాజుపేట వద్ద బ్రాంచి కెనాల్ పరిశీలించిన చంద్రబాబు


ప్రజాశక్తి - రామకుప్పం

'ట్యాంకర్‌లో నీళ్లు తెచ్చి సెట్టింగ్‌లా గేటు పెట్టి జగన్ బటన్ నొక్కి వెళ్లిపోయారని, బటన్ నొక్కినా పూర్తిస్థాయిలో నీళ్లు రాలేదని, తెచ్చి పోసిన నీళ్లు తెల్లారేసరికి ఇంకిపోయాయి' అని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ఉత్తుత్తి బటన్ నొక్కి నీళ్లు వదిలారని, కనీసం మట్టి పెళ్లలు కూడా తడవలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలో కుప్పంకు హంద్రీనీవా నీళ్లు తెస్తానని ఎన్నికల హామీ ఇచ్చారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా రెండో రోజు మంగళవారం రాజుపేట వద్ద హంద్రీనీవా కాల్వను టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పరిశీలించారు. ఫిబ్రవరి 26వ తేదీన ఇదే ప్రాంతంలో సిఎం జగన్ బటన్ నొక్కి కుప్పానికి హంద్రీనీవా జలాలు విడుదల చేసిన సంగతి విదితమే. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మీడియాతో మాట్లాడుతూ ఇలాంటి సెట్టింగ్‌ల సిఎం వస్తాడని డైరెక్టర్లు, నిర్మాతలు కూడా అనుకోలేదన్నారు. కుప్పం భూమిపై నడిస్తే అరిగిపోతాడని రెండు హెలిప్యాడ్‌లు ఏర్పాటు చేసి తిరిగాడని, ఆర్టీసీ బస్సులు, స్కూలు బస్సులన్నీ పెట్టి జనాన్ని తరలించారన్నారు. ఇలాంటి ఘనకార్యాలు చేసిన నువ్వు నన్ను ఓడిస్తావా అని ప్రశ్నించారు. ప్రజలు ఛీ కొడతారన్న ఇంగితజ్ఞానం లేకుండా నీళ్లు తెచ్చానంటూ డ్రామాలాడారన్నారు. ఐదేళ్లుగా నడిపిన వైసిపి డ్రామా కంపెనీని శాశ్వతంగా మూసేయబోతున్నామన్నారు. రోడ్డు మార్గంలో పర్యటనకు మళ్లీ కుప్పంకు వస్తానని జగన్మోహన్‌రెడ్డి చెబుతున్నారని, హెలికాఫ్టర్లలో వస్తే చెట్లు నరికించేశాడని, రోడ్లు మీద వస్తే ఇళ్లు పీకేస్తాడేమో అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రికార్డులు తారుమారు చేస్తున్నారని, పట్టాదారు పాసుపుస్తకాలు, సర్టిఫికెట్లపై జగన్ ఫొటో పెట్టుకున్నారన్నారు. అధికారంలోకి వస్తే రెస్కోను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆనందరెడ్డి, నేతలు మునస్వామి, నరసింహులు, ఆంజనేయరెడ్డి, చిన్నకృష్ణ, చలపతి, రామ్మూర్తి, నందారెడ్డి పాల్గొన్నారు.

చలమయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

కుప్పం మహిళల ముఖాముఖి సమావేశాన్ని ముగించుకుని మంగళవారం తిరుగు ప్రయాణమై వెళుతుండగా టిడిపి కార్యకర్తలకు రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్రవాహాన్ని కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో రామకుప్పం మండలం ఆనిగానూరు గ్రామానికి చెందిన చలమయ్య (32), నాగభూషణం (38) గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం పిఇఎస్ ఆస్పత్రికి తరలించారు. చలమయ్య చికిత్స పొందుతూ మృతిచెందాడు. గాయపడిన నాగభూషణంను చంద్రబాబునాయుడు పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. చలమయ్య కుటుంబానికి మూడు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తూ ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

ఎన్ని కష్టాలురా నాయనా..!



హంద్రీనావా కాల్వను పరిశీలించేందుకు బారికేడ్ల మధ్యలో దూరుతున్న చంద్రబాబు

రెండో రోజు యువతతోనూ, పార్టీ తీర్థం పుచ్చుకున్న వారితోనూ చంద్రబాబు చిత్రాలు

నేడు పలమనేరులో ప్రజాగళం

ఈనెల 27న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పలమనేరులో చేపట్టనున్న ప్రజాగళం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రివర్యులు ఎన్.అమరనాథరెడ్డి పిలుపునిచ్చారు. జౌళివీధిలో ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుందని, పెద్దఎత్తున ప్రజలు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, నాయకులు రామచంద్రనాయుడు, ఖాజీపీర్ పాల్గొన్నారు.

వైసిపి బరితెగింపు

గోడౌన్‌లో రూ.5 కోట్ల విలువైన నగదు..?

పార్టీ జెండాలు, టోపీలు, గొడుగులు

ఎన్నికల తాయిలాల లారీని అడ్డుకున్న టిడిపి

ప్రజాశక్తి - రేణిగుంట

తిరుపతి జిల్లా రేణిగుంట మండలంలోని రామకృష్ణాపురం వద్ద ఉన్న ఎఫ్‌సిఐ గోడౌన్‌లో పెద్దఎత్తున ఎన్నికల తాయిలాలు బయట పడ్డాయి. వైసిపికి చెందిన జెండాలు, టోపీలు, గొడుగులు, ఐదు కోట్ల రూపాయల నగదు ఉన్నాయని, గోడౌన్‌ను తెరవాలని టిడిపి నాయకులు చుట్టుముట్టడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

మంగళవారం ఎఫ్‌సిఐ గోడౌన్ వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ జెండాలు, టోపీలు, పార్టీ గుర్తుల ప్లకార్డుల చేతి గడియారాలు, బొట్టుబిళ్లలు ఉన్న లారీని టిడిపి నాయకులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లారీ ఎవరిది? ఎక్కడినుంచి వచ్చిందని డ్రైవర్‌ను నిలదీశారు. గోడౌన్‌లో ఏమేమి ఉన్నాయో చూడాలని, గోడౌన్‌ను తెరవాలని పట్టుబట్టారు. ఇంతలో గాజులమండ్యం సిఐ సుబ్బరాయుడు, ఎస్ఐ సునీల్, రేణిగుంట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్ పోలీసు సిబ్బందితో కలిసి గోడౌన్ వద్దకు చేరుకుని టిడిపి నాయకులను శాంతింపజేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎన్నికల అధికారి సలోమితో గోడౌన్ తెరవాలని టిడిపినాయకులు వాగ్వాదానికి దిగారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకూ గోడౌన్ వద్ద టిడిపి నాయకులు ఎన్నికల అధికారిని నిలదీస్తూనే ఉన్నారు. గోడౌన్ తెరుస్తారా? లేదా పగలగొట్టమంటారా? అంటూ టిడిపి నాయకులు రెచ్చిపోయారు. గోడౌన్‌లో ఏముందో పాత్రికేయుల సమక్షంలో తెలపాలని నిలదీశారు. ఎన్నికల అధికారి మౌనంగా ఉండడంతో ధర్నా నిర్వహించారు. మండలంలోని అధికారుల తీరు సరిగ్గా లేదని, అధికార పార్టీకి కొమ్ముగాస్తున్నారని మండిపడ్డారు. ఎట్టకేలకు అధికారులు పాత్రికేయుల సమక్షంలో లారీలో ఉన్న బ్యాగులను తెరచిచూశారు. పార్టీ జెండాలు, టోపీలు, చేతి గడియారాలు, బొట్టుబిళ్లలు, గొడుగులు దర్శనమిచ్చాయి. గోడౌన్ తాళాలు తెరవాలంటూ టిడిపి నాయకులు పట్టుబట్టడంతో లారీని తనిఖీ చేసిన తరువాత తెరుస్తామంటూ తెలిపారు. అధికార పార్టీకి కొమ్ముగాస్తున్న మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్ డిమాండ్ చేశారు. నిరసన తెలిపిన వారిలో టిడిపి నాయకులు మునిచంద్రారెడ్డి, పట్టణాధ్యక్షులు మహబూబ్‌బాషా, గజేంద్రరెడ్డి, రావిళ్ల మునిరాజా నాయుడు, నాగమల్లి దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

క్షేత్రసహాయకుని విధుల నుంచి తొలగింపు

తిరుపతి జిల్లాలోని కేవిబి పురం మండలం కాళంగి గ్రామం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద కాంట్రాక్ట్ పద్ధతిలో కండ్లూరు గ్రామ పంచాయితీ క్షేత్ర సహాయకులుగా పనిచేస్తున్న ఎం.పరుశురాం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారు. ఈ కారణంగా పథక సంచాలకులు డ్వామా వారు సదరు ఎం. పరశురామ్‌ను విధుల నుండి తొలగించారు.





పెద్దఎత్తున బయటపడిన వైసిపి ఎన్నికల తాయిలాలు

'ఆరణి' చిచ్చు

కూటమి అభ్యర్థికి సహకరించని వైనం

పరస్పర విమర్శలు, శాపనార్థాలు



అచ్చెన్నాయుడ్ని కలిసిన సుగుణమ్మ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

టిడిపి - జనసేన - బిజెపి కూటమి తిరుపతి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును ప్రకటించినప్పటి నుంచి చిచ్చు ఆరలేదు. పరస్పర దూషణలు, శాపనార్థాలతో అటు టిడిపి, ఇటు జనసేన వీధికెక్కుతోంది. 'నాన్ లోకల్' ఆరణి శ్రీనివాసులు అభ్యర్థి తమకొద్దంటూ తొలిరోజే 'ఆరణి గో బ్యాక్' అంటూ ఫ్లెక్సీలు దర్శనమిచ్చాయి. టిడిపి మాజీ ఎంఎల్ఎ మన్నూరు సుగుణమ్మ పట్టువీడకుండా ఆరణి శ్రీనివాసులును శాపనార్థలు పెడుతూనే ఉన్నారు. టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెనాయుడు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, టిడిపి, జనసేన శ్రేణులను ఎంత బుజ్జగించినా ఏకతాటిపైకి వచ్చిన పరిస్థితి లేదు. మంగళవారం సుగుణమ్మ మీడియాతో మాట్లాడుతూ తనకు తీరని అన్యాయం జరిగిందని కన్నీటి పర్యంతమయ్యారు. తిరుపతిలో జనసేన అభ్యర్థి ఎట్టి పరిస్థితుల్లో గెలవరని శాపనార్థాలు పెట్టారు. తాజాగా జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ తిరుపతిలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి ఆరణి శ్రీనివాసులుపై తనకున్న వ్యతిరేకతను వ్యక్తం చేశారు. పవన్‌కల్యాణ్ చెబితే కుక్కను పెట్టినా గెలిపిస్తాం అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తిరుపతి ఇన్‌ఛార్జిగా ఉన్న తాను ఇన్ని రోజులకు గుర్తుకొచ్చానా? అని ఎద్దేవా చేశారు. తనకు తెలియకుండానే బూత్‌లెవల్లో జనసేన క్యాడర్‌ను కాకుండా వైసిపి క్యాడర్‌ను నియమించుకుంటున్నారన్నారు. కిరణ్‌రాయల్‌కు రెండు కోట్లు ఇచ్చాను, అంతా సర్దుకుంటారని ఉద్దేశపూరకంగా తనపై బురద జల్లుతున్నారన్నారు. కిరణ్‌రాయల్ విలువ రెండు కోట్లేనా, ఏ పదో, పదహైదో చెప్పుకోవచ్చు కదా అని కోప్పడ్డారు. భవిష్యత్‌లో ఆరణి శ్రీనివాసులు జన సేన క్యాడర్ నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆరణి శ్రీనివాసులు మాత్రం ఎన్నికల ప్రచారాన్ని అధికారికంగా బుధవారం ఉదయం కపిలతీర్థం నుంచి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మిత్ర పార్టీ అయిన టిడిపి నుంచి, సొంత పార్టీ అయిన జనసేన నుంచి సహాయ నిరాకరణ కొనసాగుతుండగా ప్రచారం ఏ విధంగా ఉంటుందో వేచి చూడాల్సిందే. అయితే ఆరణి శ్రీనివాసులు మాత్రం బిజెపి నాయకులను, వైసిపిలో ఉన్నప్పటి అనుచరగణాన్ని కలిసి తనకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. టిడిపి టిక్కెట్ ఆశించిన డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం ఒక్కరు మాత్రమే ఆరణి శ్రీనివాస్ పక్షాన చేరారు. టిక్కెట్ ఆశించిన మిగిలిన సుగుణమ్మ, వూకా విజయ్‌కుమార్, జెబి శ్రీనివాస్, నరసింహయాదవ్ మాత్రం సహాయ నిరాకరణ కొనసాగిస్తూనే ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన తిరుపతి నియోజకవర్గంలో జనసేన కూటమి అభ్యర్థికి 'సొంత గూట్లో'నే చిచ్చు ఆరకుండా మండుతూనే ఉంది. రెండు రోజులుగా ఆరణి శ్రీనివాసులు హోటళ్లలో ప్రెస్‌మీట్లు పెడుతున్నా టిడిపి నాయకులు ఎవరూ హాజరుకాకపోవడం గమనార్హం. జనసేనకు సంబంధించి పసుపులేటి హరిప్రసాద్ మాత్రమే ఉంటున్నారు.

నేటినుంచి జనసేన కూటమి ఎన్నికల ప్రచారం



జనసేన, టిడిపి, బిజెపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియాతో హరిప్రసాద్ మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెనాయుడు తిరుపతిలో అభ్యర్థి వివాదాన్ని పరిష్కరిస్తారని, టిడిపి నాయకులందరూ సహకరిస్తారని హామీ ఇచ్చారన్నారు. ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ బుధవారం ఉదయం కపిలేశ్వరస్వామి ఆశిస్సులతో జీవకోన లింగేశ్వర స్వామి ఆలయం వరకూ భారీ ర్యాలీ నిర్వహించిఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తామన్నారు. నాయకులు రాజారెడ్డి, రాజేష్‌రాయల్, కీర్తన, వనజ పాల్గొన్నారు.

కుక్కను పెట్టినా గెలిపిస్తాం : కిరణ్‌రాయల్

ప్రజాశక్తి - తిరుపతి సిటి



జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఇంకా వైసిపి ఎంఎల్ఎగానే వ్యవహరిస్తున్నారని జనసేన తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ విమర్శించారు. తమ అధినేత పవన్‌కల్యాణ్ చెబితే 'కుక్కను పెట్టినా భారీ మెజార్టీతో గెలిపిస్తాం' అన్నారు. ఓ ప్రైవేట్ హోటల్లో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే తిరుపతి వార్డుల్లో క్యాడర్‌ను మార్చుతున్నట్లు గందరగోళం సృష్టించారన్నారు. జనసేన అధ్యక్షుని కోసం తిరుపతిలో క్యాడర్ పనిచేయడానికి సిద్ధంగా ఉందని, కుక్కను పెట్టినా భారీ మెజార్టీతో గెలిపిస్తామని తీవ్ర పదజాలాన్ని వాడటం గమనార్హం. జనసేన ఇన్‌ఛార్జిగా ఉన్న తనను కలవడానికి ఆరణి శ్రీనివాసులుకు మంగళవారం సమయం దొరికిందని, మిగతా క్యాడర్‌ను ఎపుడు కలుసుకుంటారో అర్థం కాలేదన్నారు. జనసేన జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ ఆరణి శ్రీనివాసులును తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు.

అభినయ్, గురుమూర్తి గెలుపు ఖాయం

భూమన కరుణాకర్‌రెడ్డి



తిరుపతి సిటి : తిరుపతి ఎంఎల్ఎ భూమన అభినయ్‌రెడ్డి, ఎంపిగా డాక్టర్ గురుమూర్తి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతిలోని 37, 38 వార్డుల్లో ఇంటింటికి వెళ్లారు. జగనన్నను మళ్లీ సిఎం చేద్దామని, తిరుపతిలో వైసిపిని గెలిపించాలని కోరారు. తిరుపతి అభివృద్ధి చెందిందని ప్రజలే చెబుతున్నారని, ఓటు అడిగే నైతిక హక్కు టిడిపి, జనసేన కూటమికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష పాల్గొన్నారు.

రాచగున్నేరిలో 'కబ్జా'ల పర్వం

నిద్రావస్థలోనే అధికార యంత్రాంగం

చెరువు స్థలమైనా రెవెన్యూకు పట్టదా



చెరువులో పెద్దఎత్తున భవన నిర్మాణం

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి రూరల్

'కాదేది కవితకు అనర్హం' అన్నాడు ఓ విప్లవ కవి... 'కాదేది కబ్జాకు అనర్హం' అన్నది శ్రీకాళహస్తి కబ్జారాయుళ్ల మనోగతం.. వీరంతా ఎపుడూ జనంతోనే ఉన్నట్టుంటారు.. అయితే ఓ కన్ను మాత్రం ఖాళీస్థలాలపైనే ఉంటుంది.. 'ముక్కంటి' పుణ్యక్షేత్రంలో రెవెన్యూ యంత్రాంగం నిద్రావస్థలో ఉండడంతో కబ్జారాయుళ్లు చెరువుల్లోనే పునాదులు తీసేస్తున్నారు. రెవెన్యూ అధికారులను వివరణ అడిగితే 'తెలియదని' చావుకబురు చల్లగా చెబుతారు.. కబ్జాలపర్వం ఊరంతా తెలిసిపోతుంది.. అదేంటో మరి.. రెవెన్యూ వారికి మాత్రం తెలియనంటోంది.

శ్రీకాళహస్తి రూరల్ పరిధిలో 131 చెరువులు ఉన్నాయి. వీటిలో 48 మేజర్, 83 మైనర్ చెరువులు ఉన్నాయి. మైనర్ చెరువులు ఆయకట్టు కింద దాదాపు 100 ఎకరాల లోపు పంటలకు సాగునీటిని అందించగలిగే సామర్థం కలిగి ఉన్నాయి. వీటిలో ఒకటి రాచగున్నేరి చెరువు. ఈ చెరువుకు ఎంతో ప్రాధాన్యత ఉంది. శ్రీకాళహస్తి మండలంలో ఉన్న కర్మాగారల్లోకి అతిపెద్దదైన ఈసిఎల్ కర్మాగారం ఈ చెరువు పరిసర ప్రాంతాల్లోనే ఉంది. అలాగే ప్రస్తుతం నాయుడుపేట - పూతలపట్టు ఆరు లైన్ల జాతీయ రహదారి నిర్మాణం జరుగుతుండడంతో చుట్టుపక్కల ఉన్న భూములకు ఒక్కసారిగా రెక్కలు వచ్చేశాయి. ఇదే అదునుగా కొంతమంది కబ్జాదారులు ఎక్కడా స్థలం లేనట్టుగా ఏకంగా రాచగున్నేరి చెరువు సర్వే నంబర్ 296లో దర్జాగా పెద్దపెద్ద భవనాలను నిర్మించడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇది ఇలాగే కొనసాగితే కొంతకాలానికి ఒకప్పుడు ఇక్కడ ఓ చెరువు ఉండేదట అని చరిత్ర పుటల్లో చెప్పుకోవాల్సి ఉంటోంది. ఈ చెరువు పరిధిలో 72 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ కబ్జాలపర్వం ఇలాగే కొనసాగితే ఇంకాన్నాళ్లు పోతే పొలాలన్నీ బీడును తలపిస్తాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రాచగున్నేరి చెరువులో జరుగుతున్న అక్రమ కట్టడాలను వెంటనే తొలగించి చెరువును కాపాడాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంఆర్ఓ జనార్ధన్‌రాజును చరవాణిలో వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి రాలేదని, సంబంధిత అధికారులను పంపించి అక్రమ కట్టడాలను కూల్చేస్తామని చెప్పారు.

మస్తాన్ యాదవ్ వైసిపిలోకి జంప్




ప్రజాశక్తి - వెంకటగిరి

వెంకటగిరి నియోజకవర్గంలో జంపింగ్‌లతో రెండు ప్రధాన పార్టీల్లోనూ గందరగోళం నెలకొంది. టిడిపి కార్యదర్శిగా ఉన్న మస్తాన్ యాదవ్‌కు ఎంఎల్ఎ అభ్యర్థిగా టిక్కెట్ కేటాయించకపోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేశారు. కురుగొండ్ల లక్ష్మీ సాయిప్రియకు టిక్కెట్‌కేటాయించే సమయంలో తనను సంప్రదించకుండానే కేటాయించారన్నది అతని వాదన. కనీసం టిక్కెట్ కేటాయించిన తర్వాతనైనా తనను సంప్రదించలేదని వాపోయారు. అవమానం పొందినచోట ఇమడలేకనే టిడిపికి రాజీనామా చేసినట్లు చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిని కలిసి ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఆనం వైసిపి నాయకులకు, ప్రజాప్రతినిధులకు గాలం వేశారు. వెంకటగిరి ఎంపిపి, డక్కిలి జడ్‌పిటిసి, బాలాయపల్లి ఎంపిపి, సర్పంచులు, ఎంపిటిసిలతో రెబల్ గ్రూపును ఆనం వెనకుండి నడిపిస్తున్నారు. వెస్ఆర్ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నిలబడతానని మాజీ డిసిబి ఛైర్మన్ మెట్టుకూరు ధనంజయరెడ్డి వెంకటగిరి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రెండు పార్టీల్లోనూ లుకలుకలు ఉండడంతో ఏ పార్టీకి ఎంత నష్టం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

'మెట్టుకూరు'కు వైసిపి కౌంటర్

మాజీ డిసిబి ఛైర్మన్ మెట్టుకూరు ధనంజయరెడ్డి 'సేవ్ వెంకటగిరి' పేరుతో ర్యాలీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో మంగళవారం నేదురుమల్లి నివాసంలో విలేకరుల సమావేశం జ రిగింది. పార్టీ నాయకులు ఎల్.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆనం రాంనారాయణరెడ్డి ముఖ్య అనుచరుడుగా మెట్టుకూరుకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. 'సేవ్ వెంకటగిరి' పేరుతో జగన్మోహన్‌రెడ్డి బొమ్మను వేసుకుని పార్టీకే నష్టం చేకూరే విధంగా ప్రజాప్రతినిధులకు డబ్బు ఇస్తామని ఆశ చూపి సభ జరపడం దుర్మార్గమన్నారు. మెట్టుకూరు మనుషులందరూ ఇటీవల రాపూరు ప్రాంతంలో జరిగిన భువనేశ్వరి కార్యక్రమంలో పాల్గొన్నారని ఆధారాలతో సహా చూపించారు. మెట్టుకూరు ఎక్కడనుంచి వచ్చారో అందరికీ తెలుసన్నారు. పార్టీకి నష్టం చేసేలా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు.



వైసిపి అభ్యర్థికి దళితుల నిరసన సెగ



బిఎన్ కండ్రిగ : మండలంలోని కుక్కంబాకం గ్రామంలో మంగళవారం వైసిపి ఎన్నికల ప్రచారం నిర్వహించింది. మండల కన్వీనర్ ఆరణి విద్యానాథరెడ్డి తీరును కండగడుతూ దళిత మహిళలు గ్రామంలోకి రానీకుండా అడ్డుకున్నారు. కన్వీనర్‌తో పాటు అభ్యర్థి నూకతోటి రాజేష్‌కు నిరసన సెగ తగిలింది. కుక్కంబాకం సర్వే నంబర్ 81లో 80 ఎకరాల భూమిని గం పదేళ్లుగా సాగు చేసుకుంటున్నామన్నారు. అయితే మండల కన్వీనర్ విద్యానాథరెడ్డి సాగు చేసుకుంటున్న భూములకు రాజకీయ పలుకుబడితో పట్టాలు ఇవ్వనీకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. రెవెన్యూ సిబ్బందిని ఉసిగొల్పి కేసులు బనాయించేలా ఇబ్బందులకు గురిచేశారన్నారు. అభ్యర్థి నూకతోటి రాజేష్ మాట్లాడుతూ వైసిపి తిరిగి అధికారంలోకి రాగానే పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. వైసిపి నాయకులు సుధాకర్‌రెడ్డి హామీతో దళిత మహిళలు శాంతించారు. అనంతరం నూకతోటి రాజేష్‌ను, సుధాకర్‌రెడ్డిని గజమాలతో సత్కరించారు. అనంతరం కుక్కంబాకం దళితవాడలో దేవాలయాన్ని దర్శించుకుని ప్రచారం నిర్వహించారు.

ఎన్నికల కోడ్ పోస్టల్ శాఖకు వర్తించదా?



ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి)

ఎన్నికల కోడ్ పోస్టల్ శాఖకు వర్తించదా? చంద్రగిరి నియోజకవర్గం ఎ.రంగంపేట బ్రాంచి పోస్టాఫీసులో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఫొటోతో కూడిన గోడ గడియారాన్ని ఓటర్లకు తాయిలంగా ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ ఈ ఫొటోను పోస్టాఫీసులో బహిరంగంగానే ఉంచడం గమనార్హం. పోస్టుమాస్టర్ చాంద్‌బేగంను వివరణ కోరగా గోడ గడియారం ఉంచుకోరాదని తనకు తెలియదని చెప్పారు.

స్మార్ట్ సిటీ పనులపై సమీక్ష

తిరుపతి టౌన్ : తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన పనులపై మంగళవారం స్మార్ట్ సిటీ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పనులు చేపట్టిన కాంట్రాక్టర్లతో తిరుపతి స్మార్ట్ సిటీ ఎం.డి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఎఎస్ సమీక్షించారు. ఐట్రిపుల్ సి పనులు చాలా నెమ్మదిగా నడుస్తున్నాయని, పనులు వేగవంతం చేయాలన్నారు. కచ్చపి ఆర్ట్ బ్లాక్ వద్ద ఏర్పాటు చేయబోవు కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. వినాయకసాగర్లో పూర్తి చేయవల్సిన పనులపై సమీక్షిస్తూ పనుల వేగవంతంపై దష్టి సారించాలని, వినాయకసాగర్ ముందర నిర్మించే షాపు నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈఈ విజయకుమార్ రెడ్డి, ఏయికాం సంస్థ ప్రతినిధి భాలాజీ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణా చర్యలు సిద్ధం : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



ఎండాకాలంలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు సిద్ధం చేసి, ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీ శ పేర్కొన్నారు. కమాండ్‌కంట్రోల్ రూంకు ఫిర్యాదు అందిన వెంటనే స్పందించాలని, తాగునీటి సరఫరా స్కీముల మరమ్మతు 48 గంటల్లో, హ్యాండ్ పంప్ మరమ్మతులు 24 గంటల్లో పరిష్కరించాలన్నారు. ప్రతి 15 రోజులకూ తాగునీటి ఎద్దడిపై సమీక్ష ఉంటుందన్నారు. ఉపాధి హామీ పథకం పనుల్లో ఎస్సీ, ఎస్టీ కుటుంబాల కవరేజి పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు, ఉపాధి హామీ పథకం కార్యక్రమం ద్వారా కూలీలకు ఉపాధి పని దినాలు కల్పించడం వంటి అంశాలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. తాగునీటి ఎద్దడి నివారణకు 15వ ఆర్థిక సంఘం నిధులు వాడుకోవాలని సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ బిల్లులను బుధవారం మధ్యాహ్నం లోపు పెండింగ్ లేకుండా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో పంచాయితీ రాజ్ శాఖ వారు ర్యాంపులు ఏర్పాటు, మరుగుదొడ్లు, పవర్ సప్లై బోర్డులు ఏర్పాటు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పీడబ్ల్యూడి ఓటర్ ల కొరకు ఒక వీల్ చైర్ తప్పక ఉండాలని అన్నారు. జిల్లా తాగునీటి సరఫరా అధికారి విజయ్ కుమార్, పథక సంచాలకులు, డ్వామా శ్రీనివాస రావు, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి శంకర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ పరీక్షకు 26,421 మంది హాజరు

ప్రజాశక్తి - తిరుపతి: పదో తరగతి పరీక్షల్లో ఆరో రోజైన మంగళవారం నిర్వహించిన బయాలజీ సైన్స్ పరీక్షకు 26,421 మంది హాజరయ్యారు. తిరుపతి జిల్లాలో 162 పరీక్ష కేంద్రాల్లో , 6 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 162 మంది చీఫ్ సూపరింటెండెంట్ లు, 1753 మంది ఇన్విజిలేటర్ల పర్యవేక్షణలో నిర్వహించిన పరీక్షకు మొత్తం 26,972 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే వారిలో 26,421 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. మిగిలిన 551 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ పేర్కొన్నారు. 97.95 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రకటించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసి, పర్యవేక్షించినట్లు తెలిపారు.

శివయ్య సేవలో సుప్రీం జడ్జి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సుప్రీంకోర్టు న్యాయమూర్తి హృషికేశ్ రాయ్ మంగళవారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయ స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. రాహు-కేతు సర్ప దోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తదనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులు ఆశీర్వచనాలు పలికి ముక్కంటి జ్ఞాపికలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

పోణకా దేవ సేనమ్మను కలిసిన మండ్ల రాజేష్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణానికి చెందిన మండ్ల రాజేష్ కుమార్, వైఎస్సార్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. దీంతో పట్టణంలోని కరణాలవీధిలో నివాసముంటున్న పి.ఎస్సార్ నివాసానికి చేరుకుని స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మను మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి తనకు పదవి లభించిందని రాజేష్ తెలిపారు. దీంతో దేవసేనమ్మకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ పార్టీలో అందరినీ కలుపుకుపోతూ మరెన్నో పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలిబోయిన రమేష్, నాయకులు చిన్నా, రాఘవరెడ్డి, హరి, రఘు, అజయ్ పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణపై శిక్షణ

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కనమనంబేడు గ్రామంలోని ఏకలవ్య స్కూలు విద్యార్థులకు 'ఆత్మ' ప్రాజెక్టు చిత్తూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి, సహాయ వ్యవసాయ సంచాలకు రాలు, డిఆర్‌సి తిరుపతి వారు విద్యార్థులకు మట్టి నమూనాల ప్రాముఖ్యత, భూసార పరీక్షా ఫలితాలు గురించి వివరించారు. వ్యవసాయ అధికారి పుష్పాంజలి మాట్లాడుతూ భూసార పరీక్ష కేంద్రం వారు సేకరించిన మట్టి నమూనాలను భూసార పరీక్ష కేంద్రంలోకి మట్టికి సంబంధించి పీహెచ్ ఉదజన సూచిక లవణ సూచిక, సేంద్రియ ఘర్షణ ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాషియం, జింకు, మాగ్నిక్ ఐరన్, కాపర్ తదితర వాటిని ఉపయోగిస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యకమంలో ఏకలవ్య ప్రిన్సిపాల్ దామోదర్ నాయుడు, అగ్రికల్చర్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తులకు ప్రసాదాలు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని శ్రీ అళఘనాథ దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో స్వామి, అమ్మవార్లకు రథోత్సవం వైభవంగా నిర్వహించారు. పలువురు భక్తులు సంస్థల వారు మార్గ మధ్యంలో భక్తులకు మంచినీరు, మజ్జిగ, ప్రసాదాలు అందించారు.

వాలంటీర్ల నిరసన

ప్రజాశక్తి -ఏర్పేడు : బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల వాలంటీర్లు నిరసన తెలిపారు. బొజ్జల సుధీర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన ఏర్పేడు లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వాలంటీర్లు నిరసన వ్యక్తం చేశారు.

ఎన్నికల నిబంధనలపై తహశీల్దారు సమీక్ష

ప్రజాశక్తి -కోట : కోట మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల విధి విధానాల నిర్వహణపై కోట తహశీల్దారు నాగరాజరావు మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం, ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో చర్చిలు, మసీదులు, దేవాలయాల్లో మత, రాజకీయపరమైన సమావేశాలు, చర్చలు జరపకూడదన్నారు. నగదు ఇవ్వడం, తీసుకోవడం నేరమని తెలిపారు. సభలు, ఇంటింటి ప్రచారానికీ ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - క్యాంపస్ : వైసిపిలో బుధవారం పలువురు చేరారు. చేరిన టి.కుమ్మర పల్లికి చెందిన టీడీపీ నాయకులు తుడా ఛైర్మన్, చంద్రగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాసం వద్ద ఆ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేస్తున్న సేవకు అకర్షితుడై ఆ పార్టీలో చేరానని తెలిపారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైసిపిలో చేరిన వారిలో శంకర్, రెడ్డప్ప, కరిముల్లా, భాస్కర్, ఇమావల్లీ, నరేష్, రెడ్డప్ప ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండా రెడ్డి, అక్బర్ ఖాన్, ఖదీర్ అహ్మద్, ఇర్ఫాన్, బావాజీ, భాస్కర్ రెడ్డి, రియాజ్, ఇస్మాయల్, విజయ్, రాజేష్,ద్వారకానాథ్ రెడ్డి, అన్వార్ బాషా, పాల్గొన్నారు.

వైసిపి నుండి టిడిపిలోకి..

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వైసిపి కండువాలు వేసుకున్న గేటు పుత్తూరు ముస్లిం మైనారిటీ సోదరులు టిడిపి చిత్తూరు పార్లమెంటు అధికార ప్రతినిధి చిన్నబాబు సమక్షంలో తిరిగి తెలుగుదేశం గూటికి చేరుకున్నామన్నారు. వారికి ఆయన టిడిపి కండువాలు కప్పి టిడిపి కుటుంబంలోకి ఆహ్వానించారు. వైసీపీ నుంచి టీడీపీ లో చేరిన వారిలో నసూరుల్లా, మస్తాన్, షరీఫ్, బధురిద్దిన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు జీవరత్నం నాయుడు, ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్, పుత్తూరు మున్సిపల్ మాజీ ఛైర్మన్ బి.ఆర్.యుగంధర్, కౌన్సిలర్ కేశవాచ్చారి, ముస్లిం మైనారిటీ సోదరులు మహమ్మద్ నబీ, ఖాజాపీర్, మహమ్మద్ రఫీ, మహమ్మద్ గౌస్, శబ్దర్, జాబిర్, శంషు, హమీద్, సిద్ధిక్, టీడీపీ నాయకులు భాస్కర్ నాయుడు, కరుణ, శేఖర్, కిరణ్ ఆచారి పాల్గొన్నారు.

ఐఐపిఏ తిరుపతి బ్రాంచ్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - క్యాంపస్

ఐఐపిఏ తిరుపతి బ్రాంచి నూతన కమిటీ ఎన్నికయ్యింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, తిరుపతి స్థానిక శాఖ జనరల్ బాడీ సమావేశం మంగళవారం ఉదయం ప్రకాశం భవనంలో నిర్వహించారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రొఫెసర్ ఎం.సి.రెడ్డెప్పరెడ్డి నూతన జనరల్ బాడీ వివరాలను వెల్లడించారు. ఆ సంఘం ఛైర్‌పర్సన్‌గా ప్రొఫెసర్ టి.లక్ష్మమ్మ, వైస్ ఛైర్‌పర్సన్‌గా డాక్టర్ ఎ.శమంతకమణి, పొఫెసర్ డి.కష్ణమూర్తి, ప్రొ. ఎమ్. ప్రయాగ సెక్రటరీ, ట్రెజరర్ పదవులకు 1 ఏప్రిల్ 2024 నుండి 31 మార్చి 2026 వరకు ఎంపికైనట్లు వెల్లడించారు. ఐఐపిఏ సీనియర్ సభ్యులు ప్రొఫెసర్ కె.ఎమ్. నాయుడు, ప్రొఫెసర్ ఎమ్.సి. రెడ్డప్ప రెడ్డి, ఆచార్య డి.వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ కె.శాంత కుమారి, ప్రొఫెసర్ చక్రవర్తి రాఘవన్, డాక్టర్ వి.సురేష్‌లు సంస్థ ఎగ్జిక్యూటివ్ సభ్యుల పదవులకు ఎన్నికయ్యారు. ఐఐపిఎ తిరుపతి స్థానిక శాఖ 1997లో అగరాల ఈశ్వర రెడ్డి, ప్రొఫెసర్ అంగడి రంగా రెడ్డి వంటి అనుభవజ్ఞులతో స్థాపించబడిందని వారు వివరించారు.

కరకంబాడి రహదారిలోనూ రిలయన్స్ ట్రెండ్స్

ఆకర్షణీయమైన ప్రారంభోత్సవ ఆఫర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్



భారత దేశంలో అతి పెద్ద, వేగంగా వద్ధి చెందుతున్న అప్పారెల్, ఫుట్వేర్, యాక్ససరీస్ ప్రత్యేక చైన్ రిలయన్స్ ట్రెండ్స్ తిరుపతి సమీపంలోని కరకంబాడి రోడ్డులో ఐదో నూతన స్టోర్‌ను ప్రారంభించింది. పదివేల అడుగుల విస్తీర్ణం గల ఈ నూతన ట్రెండ్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో, నాణ్యతతో, ఆకర్షనీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది. ఆధునిక ఉమెన్స్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్, ఫ్యాషన్ యాక్ససరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక, గొప్ప షాపింగ్ అనుభవం కోసం ట్రెండ్స్ వేచి ఉంది. ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్ కింద రూ.3999 షాపింగ్ చేస్తే రూ.249 కి ఆకర్షణీయమైన బహుమతి పొందవచ్చు. అంతే కాదు రూ.3999 కొనుగోలు పై వినియోగదారులు రూ.2వేల విలువగల కూపన్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారు. కాబట్టి గొప్ప ఫ్యాషన్ షాపింగ్ అనుభవాన్ని ఆనందించడానికి ఇప్పుడే తిరుపతి ప్రాంతంలోని కరకంబాడి రోడ్ ట్రెండ్స్ స్టోర్ కి రావాలని ఆహ్వానం పలుకుతున్నారు.

సాంకేతిక పరిజ్ఞానం అన్ని భాషలలో ఉపయోగకరం

- ఐఐటి ఆచార్యులు వెంకటరమణ

ప్రజాశక్తి - క్యాంపస్ : ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అన్ని భాషల్లో ఎంతో ఉపయోగకరంగా అత్యవసరంగా మారిందని ఐఐటీ ప్రొఫెసర్ ఆచార్య వెంకటరమణ పేర్కొన్నారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ విభాగ ఆధ్వర్యంలో " ట్రెండ్స్ అండ్ టెక్నాలజీస్ రిలేటెడ్ టు సాన్స్క్రిట్ అండ్ కంప్యూటర్ సైన్స్' అనే అంశంపై రెండు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ సదస్సు వర్సిటీలోని రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుపతి ఐఐటి ప్రొఫెసర్, విభాగ అధ్యక్షులు డా.బి.వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుతకాలంలో టెక్నాలజీ ద్వారా భారతీయ జ్ఞాన పరంపర, సంస్కృతం, కంప్యూటర్ సైన్స్‌కు సంబంధించిన ట్రెండ్స్ టెక్నాలజీస్ అనే అంశాన్ని వివరించారు. డిజిటల్ సంస్కృత లైబ్రరీలు, ఆర్కైవ్స్, సంస్కృతం, కృత్రిమ మేధస్సు, విద్యా ఆవిష్కరణలు, పరిశ్రమ దృక్పథాలు మొ. వాటిని గురించి తెలిపారు. విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొ జియస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడు తూ సాంకేతిక పురోగతికి, దృఢమైన భాషా నిర్మాణానికి, కంప్యూటర్ సైన్స్ చాలా అవసరమని తద్వార ఆధునిక తరానికి ఆధునిక పద్ధతుల ద్వారా సంస్కృత జ్ఞానాన్ని అందిస్తాయని వివరిం చారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా సంస్కృతం , కంప్యూ టర్ సైన్స్ మధ్య పరిశోధన చేయడానికి ఉన్న అవకాశాలను తెలిపారు. ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్, కంప్యూటర్ విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ ఆర్‌జె రమాశ్రీ మాట్లాడుతూ సంస్కృత క్షేత్రంలో సాంకేతి కను విరివిగా వినియోగిస్తే మరిన్ని అద్భుతమైన పనులు పనులు



మాట్లాడుతున్న తిరుపతి ఐఐటి ప్రొఫెసర్ వెంకటరమణ

చేయవచ్చని వివరించారు. ఈ సదస్సుకు కన్వీనర్‌గా ప్రొఫెసర్ బి చంద్రశేఖరం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కన్వీనర్ ప్రొ.జి.శ్రీధర్, విభాగం అధ్యాపకులు డా.ఎమ్. మేరీ సుజాత, డా.జి.నాగలక్ష్మి, డా.జి. ప్రసన్న, ఇతర విభాగాల అధ్యాపకులు, పరిశోధకు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు చంద్రబాబు రోడ్ షో

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రజాగళం రోడ్ షో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక కార్వేటినగర్ రోడ్డు కాపు వీధి కూడలిలో నిర్వహిస్తామని నగరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన నగరి నియోజకవర్గ ప్రజలకు, టిడిఎరుమ్మడి కూటమి పార్టీల వారు అందరూ నేటి చంద్రబాబు రోడ్ షోకు తరలి రావాలని కోరారు. ఈ రోడ్ షోకు నగరి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి మూడు పార్టీల కుటుంబ సభ్యులు, కార్మిక, కర్షక, మహిళలు, యువత ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు.

హెలికాప్టర్ ల్యాండింగ్ ప్రాంతం తనిఖీ



పర్యటన ప్రాంతాన్ని తనిఖీ చేస్తున్న నగరి ఆర్‌డివో శ్రీవాసరెడ్డి

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుత్తూరు పట్టణంలో బుధవారం నిర్వహించనున్న ప్రజాగళం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఇందులో భాగంగా చంద్రబాబు హెలికాప్టర్ ల్యాండింగ్ ప్రాంతం నుంచి సభా వేదిక వరకు ఆ మార్గాలను అధికారు లు క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నగరి నియోజవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో శ్రీనివాసరెడ్డి, పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎం రెడ్డి, ఎమ్మార్వో, డిఎస్పి, స్థానిక పోలీసు ఉన్నతాధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

కొల్లు రవీంద్రకు నాయీ బ్రాహ్మణుల వినతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:

రాష్ట్రంలో గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో పరిష్కార కాక తాము ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామని వెంటనే పరిష్కరించాలని కోరుతూ టీడీపీ బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి కొల్లు రవీంద్రకు వినతిపత్రం అందించినట్లు నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ తెలిపారు. టీడీపీ ప్రకటించిన బిసి డిక్లరేషన్‌లో నాయీ బ్రాహ్మణులకు సంబంధించినవి ఇంకా ఏమైనా ఉంటే అందరితో చర్చించి, అధినేత ఆమోదంతో మేనిఫెస్టోలో పొందుపరచడానికి మంగళవారం మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో టిడిపికి చెందిన నాయీ బ్రాహ్మణ నాయకులు కొల్లు రవీంద్ర నాయకత్వంలో సమావేశమయ్యారని చంద్రశేఖర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి పాలన చేపట్టిన తరువాత నాయీ బ్రాహ్మణులకు సరైన ఉపాధి అవకాశాలు లేక, వారి జీవితాలు దుర్భర స్థితికి చేరుకున్నాయని చంద్రశేఖర్ ఆరోపించారు. అనాదిగా వస్తున్న తమ



కొల్లు రవీంద్రకు వినతిపత్రం అందిస్తున్న నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు

సంప్రదాయ కులవృత్తి అయిన క్షవరం, వాయిద్య రంగం లో గతంలో ఎన్నడూ లేని విధంగా వైసిపి పాలనలో కార్పొరేట్ సంస్థలు ప్రవే శించి దాని పై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది నాయీ బ్రాహ్మణ కుటుంబాలు వీధిన పడేలా చేసి అన్యాయం చేసిందన్నా రు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన బిసి డిక్లరేషన్‌లో నాయీ బ్రాహ్మణుల జీవితాలను అభివృద్ధి పరిచే అనేక పథకాలను పొందుపరచారని నాయీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు ప్రభాకర్ సూచించారు.

డ్రగ్స్ మాఫియా ఘనత వైసీపీదే

తెలుగు మహిళల ఆగ్రహం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : డ్రగ్స్ మాఫియా పాపం వైసిపి దేనని తెలుగు మహిళలు పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ టిడిపి హయాంలో పెట్టుబడుల ఆకర్షణ లో మొదటి స్థానంలో ఉన్న ఏపీని జగన్ రెడ్డి గంజాయి, డ్రగ్ రవాణాలో మొదటి స్థానానికి చేర్చారని, విశాఖను స్టేట్ క్యాపిటల్ గా మారుస్తానని చెప్పి డ్రగ్ క్యాపిటల్‌గా మార్చారని మండి పడ్డారు. గతంలో విజయవాడలోని ఆశీ ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో 21 వేల కోట్ల విలువైన హెరాయిన్ దిగుమతి లో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారని ఇప్పుడు ఏకంగా డ్రై , ఈ సెట్‌తో కలిపి రూ.50 వేల కోట్ల విలువైన 25 వేల కిలోల మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమి న్ , మెస్కిలన్ వంటి భయంకర డ్రగ్స్ ఉన్నాయని సిబిఐ నివేదిక లో పేర్కొందన్నారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టు బడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే దొరుకు తున్నాయని , కల్తీ మద్యం మాఫియాతో ఇన్నాళ్లు జగన్ అధోగతి పాలు చేశారన్నారు. ఇప్పుడు గంజా యి, డ్రగ్స్ తో రాష్ట్రాన్ని డ్రగ్స్ కేపిటల్ గా మారుస్తున్నారని, జగన్ రెడ్డి దోపిడిని యువత ప్రశ్నించకుండా నిలదీయకుండా ఉండటం కోసం మత్తులో దించి గేమింగ్ , క్యాసినోతో యువత



మాట్లాడుతున్న తెలుగు మహిళలు

భవితను నిర్వీర్యం చేస్తూ తల్లిదండ్రులకు కడుపు కోత మిగులుస్తున్నాడని వివరించారు. భవిష్యత్తులో దీనికి తగినంత మూల్యం జగన్ రెడ్డి చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. డ్రగ్స్ కుంభకోణం వెనుక తాడేపల్లి ప్యాలెస్ హస్తం ఉందని అందుకే వైసిపి నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రాంతీయ పార్టీకి చెందిన ఎం. పి విజయ సాయిరెడ్డి బ్రెజిల్ దేశాధ్యక్షుడికి శుభాకాంక్షలు చెప్పాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. నేడు బ్రెజిల్ నుంచి వచ్చి న డ్రగ్ కంటెనయిర్ తో జగన్ అండ్ కో మోసం బట్టబయలయిందని , దీని పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి,కార్యదర్శి గుండాల భారతి, నరసమ్మ, నియోజకవర్గ అధ్యక్షురాలు తాళ్ల సుబ్బమ్మ, పట్టణ అధ్యక్షురాలు గుండాల శ్రీదేవి, రూరల్ అధ్యక్షురాలు మల్లి.శ్యామల,మాజీ కౌన్సిలర్లు కొడిపర్తి, కల్పన, కస్తూరి, విజయమ్మ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించండి

రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

రానున్న ఎన్నికలు సక్రమంగా జరిగేందుకు ఎలక్షన్ కమిషన్ ఎన్నికల నియమ నిబంధనలను రాజకీయ పార్టీలు తప్పని సరిగా పాటించాలని తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని పార్టీలు సహకరించాలన్నారు. రాజకీయ సమావేశాలకు, ర్యాలీలకు, వినియోగించే వాహనాలకు కూడా తప్పని సరిగా అనుమతులు పొందాలన్నారు. ఎవరి ఓటు అయిన తాజా జాబితాలో లేకపోతే ఏప్రిల్ 15 లోపు తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే, ఆ ఓటును తిరిగి కల్పిస్తామని ఒక ప్రశ్నకు జావాబుగా తెలిపారు. ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైన ప్రవర్తిస్తే ఎన్నికల కమిషన్ చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటుందని తిరుపతి రిటర్నింగ్ అధికారి, కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అదనపు రిట్నరింగ్ అధికారులు తిరుపతి అర్బన్ ఎమ్మార్వో వెంకటసూర్య నారాయణ రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిటి జీవన్ పాల్గొన్నారు.

హాస్టల్‌లో ఘనంగా వీడ్కోలు సమావేశం

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ విద్యార్థులు, వసతి గృహ అధికారి రామయ్య, హాస్టల్ సిబ్బంది హైమావతి పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహ అధికారి రామయ్య మాట్లాడుతూ పదో తరగతి మొదలైనప్పటి నుండి కష్టపడి చదివారని, పై తరగతిలో కూడా కష్టపడి చదివి మంచి ఉన్నతమైన స్థాయికి చేరుకొని ఉద్యోగం సాధించాలని కోరారు. విద్యార్థులు మాట్లాడుతూ తాము చేసిన తప్పులను క్షమించి మీ ఆశీర్వాదాలతో పదో తరగతి పరీక్షలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నందుకు తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. తమ విజయాలకు కారణం వార్డెన్, తమ తల్లి లాంటి వంట మనిషి హైమావతి అని కొనియాడారు. అనంతరం వంట మాస్టర్ హైమావతిని శాలువతో సన్మానించారు. ఇంట్లో తల్లిలా హాస్టల్లో తారు తమపై చూపిన ప్రేమానురాగాలకు ధన్యవాదాలు తెలిపారు. వార్డెన్ మాట్లాడుతూ ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు హాస్టల్లో విద్యార్థులు



హాస్టలు సిబ్బందిని సన్మానిస్తున్న విద్యార్థులు

తమ సొంత బిడ్డల్లా చూసుకోవడం పట్ల, తనను కూడా విద్యార్థులు తల్లిదండ్రుల్లా భావించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. విద్యార్థులకు వారి జీవితంలో ఎలాంటి సాయం అవసరమైనా తమకు తెలిపితే సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.

బుజ్జగించిన ఆదిమూలం

టిడిపిలో చల్లారుతున్న అసంతృప్తి మంటలు

ప్రజాశక్తి- పిచ్చాటూరు: సత్యవేడు నియోజకవర్గ టిడిపిలో గత వారం రోజులుగా చెలరేగిన అసంతృప్తి జ్వాలలు సద్దుమణుగుతున్నాయి. టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి, టిడిపి విజయానికి కృషి చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. నియోజకవర్గ టిడిపి అభ్యర్థి, ఎమ్మెల్యే ఆదిమూలం రాజకీయ చాణక్యత, మంత్రాంగం ఫలిస్తోంది. టిడిపి శ్రేణులందర్ని కలుస్తూ ఏకతాటపైకి తీసుకొస్తున్నారు. ఆదిమూలం ప్రచారానికి ముందే వేగం పెంచారు. ఆదిమూలం దూకుడుతో ఫ్యాన్ పార్టీలో వణుకు పెరుగుతోంది. అసం తృప్తి స్వరాలు సద్దుమణిగుతున్నాయి. ఆదిమూలం స్థానికుడు.. నియోజక వర్గంలో ప్రతి పల్లె ప్రతి వార్డు తెలిసినవాడు.. నియోజకవర్గ సమస్యలు తెలిసినవాడు.. ఈయనే కరెక్ట్ అనే నినాదం ప్రజల్లోకి వెళుతోంది. ఇక ఆది మూలానికి తిరుగులేదన్న మాట బలంగా వినబడుతోందని పలువురు చర్చించుకుంటున్నారు. సత్యవేడు మండలంలో మంగళవారం ఎన్ఆర్ అగ్రహారం, దళవాయి అగ్రహారం ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. పార్టీ సీనియర్ నాయకులు సుధానాయుడు, సురేఖమ్మ, ప్రదీప్, మురళి, బాల, సుబ్రహ్మణ్యం శెట్టి, శోభ,జ్ సుబ్బారావు, సత్తార్ సాహెబ్, ఖాదర్ భాయ్, రాజేంద్ర బాబు, పిడి చంద్రలను కలిసి తన విజయానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు మండల పార్టీ అధ్యక్షుడు కె ప్రవీణ్



టిడిపి నాయకులతో ప్రచారం నిర్వహిస్తున్న ఆదిమూలం

కుమార్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పరమశివం, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, సుందర రామ రెడ్డి, బిఎస్‌రెడ్డి (ఎంపిటీసీ), కొండూరు బాల రాజు , దామోదర రాజు (సర్పంచ్) పి.షణ్ముగం, గణేష్ , సురేంద్ర రెడ్డి, శశి మోహన్ నాయుడు, వెంకటేశ్వర్లు దిలీప్, శశిధర్, సెల్వకుమార్, కోటేశ్వరరావు , చంద్ర యాదవ్ పాల్గొన్నారు.

క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం


ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. జార్ఖండ్‌కి చెందిన రాజ్ దేవ్ సింగ్ (40) జీవనోపాధి కోసం చంద్రగిరికి వలస వచ్చాడు. చంద్రగిరిలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నాడు. సోమవారం రాత్రి తన స్నేహితులతో కలిసి చంద్రగిరి నుండి పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిపై భోజనానికి బయలుదేరాడు. జాతీయ రహదారిలోని హ్యాపీ డాబా వద్ద వారు ఇద్దరూ రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం మితిమీరిన వేగంగా వచ్చి రాజ్ దేవ్ సింగ్‌ను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజ్ దేవ్ సింగ్ కిందపడి ఆపస్మారక స్థితిలోకి వెళ్లి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించారు. రాజ్ దేవ్ సింగ్ స్నేహితుని ఫిర్యాదు మేరకు ఎస్ఐ అనిత కేసు దర్యాప్తు చేస్తున్నారు. రాజ్ దేవ్ సింగ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తన స్వస్థలం లోనే వున్న భార్య తన భర్త మృతదేహాన్ని స్వస్థలానికి తరలించాలని కోరుతున్నా సుదూర ప్రాంతానికి తరలించటం ఖర్చుతో కూడుకున్న పని కావడంతో తోటి వలస కార్మికులు దిక్కుతోచక అయోమయంలో పడ్డారు.

ఏటీఎం కార్డుల దొంగ అరెస్టు

రూ.లక్ష నాలుగు వేలు నగదు స్వాధీనం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఏటీఎంల వద్ద ఏటీఎం కార్డులను తస్కరించి నగదు దోచుకుంటున్న ఓ వ్యక్తిని ఈస్ట్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకొని, అతని నుంచి పరికాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ లావణ్య తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. ఏర్పేడు మండలం కందాడ గ్రామానికి చెందిన ముని సుబ్రహ్మణ్యం(38) లీలామహల్ సర్కిల్ సమీపంలో ఉన్న ఓ ఏటీఎం లో వృద్ధురాలు జయంతి వద్ద ఏటీఎం కార్డు మార్చివేసి పలు విడతల్లో నగదు కాజేసిన వైనం బాధిత మహిళ ఆలస్యంగా తెలుసుకొని ఈ నెల 19న పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిందితున్ని గుర్తించిన పోలీసులు లీలా మహల్ సెంటర్ వద్ద నిఘా వేసి మంగళవారం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఏటీఎం మిషన్లు తస్కరిస్తూ నగదు డ్రా చేయడం తెలియని వ్యక్తుల వద్ద డ్రా చేసి నగదు ఇస్తూ ఏటీఎంలు మార్చివేసి దోచుకోవడమే అతడి వృత్తి అని తెలిపారు. పుత్తూరు, శ్రీకాళహస్తి వన్ టౌన్, వడమాలపేట, గాజులమండ్యం, పోలీస్ స్టేషన్లలో అతనిపై కేసులు ఉన్నట్లు విచారణలో తేలిందన్నారు. అదుపులోకి తీసుకొని రిమాండుకు తరలిస్తామని పేర్కొన్నారు.

ముళ్ల చెట్లతో అవస్థలు



రైల్వేప్లాట్‌ఫాంపై దట్టంగా పెరిగిన ముళ్ల చెట్లు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్‌పై ముళ్ల చెట్లు ఏపుగా పెరిగి పోయాయి. ప్రయాణికులకు ప్రమాదకరంగా కంటికి తగులుతున్నాయి. ఈ దుస్థితి కొన్ని నెలలుగా ఉన్నా రైల్వే అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రయాణికులు రైల్వే అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నా రు. ఇప్పటికైనా సంబంధిత రైల్వే అధికారులు స్పందించి ప్లాట్ ఫామ్‌పై ముళ్ల చెట్లను తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసు కోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. లేని పక్షంలో రైల్వే స్టేషన్ వద్ద దీక్ష చేపడుతా మని స్థానికులు, ప్రయాణికులు హెచ్చరిస్తున్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి- నారాయణవనం: ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా విని యోగించుకోవాలని పుత్తూరు డిఎస్పి శ్రీనివాసరావు, పుత్తూ రు రూరల్ సీఐ భాస్కర్ నాయక్ పిలుపు నిచ్చారు. పుత్తూరు సబ్ డివిజన్ నారాయణవనం పోలీస్ స్టేషన్ పరిధిలో తిరువట్యం ఎస్టీ కాలనీ, ఏరికంబట్టు, కసింమిట్ట, ఇప్పతంగళ్ గ్రామాల పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లను చైతన్యవంతులను చేసేందుకు కేంద్ర సాయుధ బలగాలతో కవాతు (ఫ్లాగ్ మార్చ్) మంగళవారం నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా, ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణవనం ఎస్ఐ లక్ష్మీ నారాయణ, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


షణ్ముగం మృతికి ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి -పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం నీరువాయి గ్రామానికి చెందిన షణ్మగం (38) బ్రెయిన్ స్ట్రోక్ తో చెన్నై జీ హెచ్ హాస్పిటల్‌లో సోమవారం రాత్రి తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి డి ఇళంగోవ రెడ్డి మంగళవారం నీరువాయి గ్రామానికి చేరుకుని అతని మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు, ఆయన అనుచరులు పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -దొరవారిసత్రం: తనను గెలిపించాలని కోరుతూ సూళ్లూరుపేట టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ ఓటర్లను అభ్యర్థించారు. ఆమె మంగళవారం దొరవారిసత్రం మండల పరిధిలోని నెల బల్లి గ్రామంలోని గిరిజన కాలనీలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. గ్రామంలో ప్రతి గృహాన్ని సందర్శించి టిడిపి అభివృద్ధి పథకాల మేనిఫెస్టో కరపత్రాలను అందిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాజీ ఎంపీ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కిషోర్ నాయుడు, అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, మాజీ జడ్పిటిసి ఇట్లగుంట రత్నయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోను జకరయ్య, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం ఆర్గనైజర్ దార్ల రాజేంద్ర, నియోజకవర్గ బీసీసెల్ ఉపాధ్యక్షులు ఒలిపి వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు ఉదయ్ కుమార్, బాబు, మాజీ సర్పంచులు యాగాని కృష్ణమూర్తి, జాన్ రమేష్, మునెమ్మ, పరంధామయ్య రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం(చంద్రగిరి): టిడిపి విజయం సాధిస్తే తన తండ్రి పులివర్తి నాని చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తారని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. మంగళవారం 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి మండలం, డోర్ణకంబాల పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో జనసేన, టీడీపీ, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. మేనిఫెస్టో పథకా లను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, ఉమ్మడి పార్టీల నాయకులు పాల్గొన్నారు.



అచ్చెన్నాయుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

అచ్చెన్నాయుడికి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి - క్యాంపస్ : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నానాయుడు పుట్టిన రోజు సందర్భంగా శ్రీవారి దర్శనానికి మంగళవారం విచ్చేశారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుగుణ మ్మ ఆధ్వర్యంలో టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆయన ను దుశ్శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హేమంత్ రాయల్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అచ్చెన్నాయుడు విజయం సాధించాలని ఆకాంక్షించారు.